నేరుగా రైతులకే రుణమాఫీ

జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి

సంగారెడ్డి కలెక్టరేట్, జూలై 18 : రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం చేపట్టిన పంట రుణమాఫీ ద్వారా జమ అయ్యే రుణం రైతులకు ఎలాంటి ఇబ్బంది కలుగకుండా నేరుగా వారికి చేరేలా బ్యాంకర్లు, వ్యవసాయ శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి స్పష్టం చేశారు. గురువారం వీడియో కాన్ఫరెన్స్ హాలులో రైతు రుణమాఫీపై బ్యాంకర్లతో కలెక్టర్ సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో 51,167 మంది రైతులకు రూ.279.62 కోట్ల రుణమాఫీ లభించనున్నదని తెలిపారు. ప్రతి రైతు వేదికలో రైతుల జాబితా ప్రదర్శించాలని, ప్రతి గ్రామ పంచాయతీలో రైతులకు సంబంధించిన వివరాలతో బ్యానర్లను ఏర్పాటు చేయాలన్నారు. రైతుల పేర్లు లేనిపక్షంలో కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన రుణమాఫీ సహాయ కేంద్రం టోల్‌ఫ్రీ 08455-276456 నంబరును సంప్రదించాలన్నారు. వ్యవసాయ విస్తరణ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి రైతుల నుంచి పంట వివరాలను నమోదు చేయాలన్నారు. ఈ సమావేశంలో ట్రైనీ కలెక్టర్ మనోజ్ ఐఏఎస్, ఇన్‌చార్జి జిల్లా వ్యవసాయ అధికారి అంబికాసోని, ఎల్‌డీఎం వెంకటేశ్వర్లు, వివిధ బ్యాంకుల ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

అందోల్ ఎంపీడీవో కార్యాలయంలో వివరాలు తనిఖీ చేస్తున్న కలెక్టర్

గృహజ్యోతి నమోదు వేగవంతం చేయాలి

అందోల్, జూలై 18 :ప్రజా పాలనలో లబ్ధిదారులు అందజేసిన గృహజ్యోతి, గ్యాస్ సిలిండర్ల దరఖాస్తుల ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరి సూచించారు. గురువారం ఎంపీడీవో కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్ సిబ్బందితో మాట్లాడి పెండింగ్ దరఖాస్తుల వివరాలు సేకరించారు. కంప్యూటర్ రూంలోకి వెళ్లి దరఖాస్తులు ఎంట్రీ, ఇతర అంశాలను పరిశీలించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ తిరుపతి, మండల ప్రత్యేక అధికారి గీత, ట్రాన్స్‌కో డీఈఈ శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

కాంగ్రెస్‌లో కయ్యం

- ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డికి చేదు అనుభవం
- ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్ కార్యకర్తల జై కాట శ్రీనివాస్‌గౌడ్ నినాదాలు
- బయటపడ్డ కాంగ్రెస్ గ్రూపు తగాదాలు
- కాంగ్రెస్ కార్యకర్తపై ఎమ్మెల్యే గూడెం సీరియస్

జిన్నారం, జూలై 18 : సంగారెడ్డి జిల్లా జిన్నారం మండలం సోలక్‌పల్లిలో గురువారం నిర్వహించిన పంట రుణమాఫీ సంబురాల్లో పటాన్‌చెరు ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్‌లో గ్రూపు విబేధాలు బట్టబయలయ్యాయి. రుణమాఫీ సంబురాల కోసం సోలక్‌పల్లి రైతు వేదికకు ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి, నీలం మధు, కాట శ్రీనివాస్‌గౌడ్, కార్పొరేటర్ పుష్పనగేశ్, మాజీ ఎంపీపీ రవీందర్‌గౌడ్, మాజీ జడ్పీటీసీ ప్రభాకర్, అధికారులు, కాంగ్రెస్ మండల నాయకులు హాజరయ్యారు. వీడి యో కాన్ఫరెన్స్‌లో సీఎం రేవంత్‌రెడ్డి కార్యక్రమాన్ని వీక్షించేందుకు ఎమ్మెల్యేతో పాటు ము ఖ్య నాయకులు కూర్చోగా... కుర్చీ లేకపోవడంతో మాజీ ఎంపీపీ రవీందర్‌గౌడ్ నిల్చున్నా రు. దీంతో వెంటనే ఆగ్రహానికి గురైన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మాజీ జడ్పీటీసీ కె.ప్రభాకర్‌ను కుర్చీలోంచి లేవాలని నినాదా లు చేశారు. ఏండ్లుగా పార్టీలో ఉంటూ కష్టపడే వ్యక్తి నిలబడితే కాంగ్రెస్‌ను తిట్టి అదే కాంగ్రెస్‌లో చేరిన కె.ప్రభాకర్ కూర్చుంటాడా అని ప్రశ్నల వర్షం కురిపించారు. కార్యకర్తల ఆగ్రహజ్వాలకు కార్యక్రమంలో ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడ్డాయి. వాడెవ్వడు... వీడెవ్వడు అని



మాజీ జడ్పీటీసీ ప్రభాకర్ కుర్చీలోంచి లేవాలని చుట్టుముట్టిన కాంగ్రెస్ నాయకులు

కాంగ్రెస్ కార్యకర్త చేసిన నినాదంపై ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి ఒక్కసారిగా సీరియస్ అయ్యారు. ''ఏయ్...తమాషాగా ఉందా... అట్ల మాట్లాడితే బాగుండదు...హా...'' అని ఉరిమి చూస్తూ హెచ్చరించారు. కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలను సద్దుమనిచే ప్రయత్నం చేసినా ఎవరూ తగ్గలేదు. కూర్చున్న ఎమ్మెల్యేతో పాటు నాయకులందరు ఒక్కొక్కరుగా లేచి సభ వేదిక పైకి వెళ్లారు. మాజీ జడ్పీటీసీ కె.ప్రభాకర్ ఒక్కరే కింద కార్యకర్తలతో పాటు నిల్చున్నారు. ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి రుణమాఫీ లబ్ధిదారుల వివరాలను గ్రామాల వారీగా వివరించారు. రుణమాఫీ చేసిన సీఎం రేవంత్‌రెడ్డికి, రైతులకు, పార్టీ నాయకులు, అధికారులు, కార్యకర్తలకు ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి ధన్యవాదాలు చెప్పి బయటకు వెళ్లారు. అంతకు ముందు సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. మీడియాతో ఎమ్మెల్యే రైతు వేదిక ప్రాంగణంలో మాట్లాడారు. మీ సమక్షంలో పార్టీలో గ్రూపు తగాదాలు బయటపడ్డాయి. వీటిని ఎలా సద్దుమణుస్తారని విలేకరులు అడిగిన ప్రశ్నకు ఈ రోజే అందరం కలిసి కార్యక్రమానికి వచ్చింది. సమస్యలను పరిష్కరించుకుంటాము. రాజకీయాల్లో మార్పులు సహజం. గతంలో ఎందరో పెద్ద పెద్ద రాజులు పార్టీలు మారారు. మనం చాలా చిన్న వాళ్లం. మర్యాద ఇచ్చుకోవాలన్నారు. నీలం మధు మాట్లాడుతూ పంట రుణమాఫీ చారిత్రాత్మకం, పార్టీ సమస్యలను ఇంటి సమస్యలాగా అందరం కలిసి పరిష్కరించుకుంటాం అని అన్నారు. రుణమాఫీ సంబురాల్లో జరిగిన గందరగోళం, బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి వెళ్లిన మాజీ జడ్పీటీసీ కె.ప్రభాకర్‌పై కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు సోషల్ మీడియాలో విమర్శించారు. అధికారంలో ఉన్న పార్టీకి ప్రభాకర్ వెళితాడని, పచ్చగడి ఎక్కుడుంటే అక్కడ ఉంటాడంటూ తీవ్ర విమర్శలు చేశారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు వడ్డే కృష్ణ, వ్యవసాయాధికారి రవీంద్రనాథ్‌రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ గంగురమేశ్, మాజీ సర్పంచ్‌లు శ్రీకాంత్‌రెడ్డి, రాములుయాదవ్, శివరాజ్, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మాజీ మంత్రి హరీశ్‌రావును విమర్శించడం సరికాదు

గుమ్మడిదల, జూలై 18 : బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు, మాజీ మంత్రి హరీశ్‌రావును విమర్శించే స్థాయి కాంగ్రెస్ నాయకులకు లేదని బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు అమ్మన్నగారి శేఖర్ సూచించారు. దమ్మక్కపేటలో రైతు కిష్టయ్యను పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు మాజీ మంత్రి హరీశ్‌రావును విమర్శించడంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. స్థాయికి మించి విర్శించడం సరికాదని సూచించారు. పదేండ్లపాటు మంత్రిగా ప్రజాసేవ చేసిన ఆయనను కాం గ్రెస్ నాయకులు విమర్శించడమేంటన్నా రు. ముందుగా కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను అమలు చేసి తమ నిజాయితీని చాటుకోవాలని హితవు పలికారు. ఇప్పటికే రైతు బంధు ఇవాల్సిన ప్రభుత్వం ఎందుకు జాప్యం చేస్తుందో చెప్పాలని తెలిపారు. రైతు రుణమాఫీ ప్రతి రైతుకు వర్తించాలని డిమాండ్ చేశారు.

21లోగా ఐటీఐలో కోర్సులకు దరఖాస్తు చేసుకోవాలి

సంగారెడ్డి కలెక్టరేట్, జూలై 18: ప్రభుత్వ ఐటీఐలో 2024-25 విద్యా సంవత్సరానికి సంబంధించి వివిధ ట్రేడ్‌లో ప్రవేశానికి ఈ నెల 21లోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని స్థానిక ప్రభుత్వ ఐటీఐ ప్రిన్సిపాల్ రాజేశ్వర్‌రావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తు చేసుకునేందుకు http:telangana.gov.in వెబ్‌సైట్ సందర్శించి ఈ నెల 21లోగా వైబ్ ఆప్షన్లను నమోదు చేసుకోవాలని కోరారు. 10వ తరగతి, 8వ తరగతి ఉత్తీర్ణులైన అభ్యర్థినీ అభ్యర్థులు అందరూ ఐటీఐలో ప్రవేశానికి 2024 ఆగస్టు 1 నాటికి 14 ఏండ్ల నిండిన వారు అర్హులని స్పష్టం చేశారు.

IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGEAT: ZAHEERABAD
O. S.NO.248 OF 2023

Between:
Branch : Zaheerabad,
Rep by its in Branch Manager
.... Plaintiff.
AND
Sri.Mathamsetty Aneppa
....Defendants.

To,
Sri. Mathamsetty Aneppa S/o Mathamsetty Bakappa, Age: 62 years, Occ: Agriculture, R/o H. No. 2-91, Hussaian nagar Village, Nyalkal Mandal, Sangareddy District. 502 256.

Where as Plaintiff Bank filled the above suit against you for recovery of amount. The same stands posted on 07-08-2024 for your appearance. You are here by required to appear on that day at 10.30 a.m. either in person or through pleader, failing which the matter will be decided as per law.

(BY ORDER OF THE COURT) .
Sd/- **VILAS SHASTRY,** ADVOCATE ZAHEERABAD.

IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE AT :: ZAHEERABAD
O.S.NO. 277 OF 2023

Between:
Branch: Zaheerabad, Rep. by its in Branch Manager ...Plaintiff
AND
Sri Dovvura Vittal Reddy ...Defendants
To
Sri Dovvura Vittal Reddy, S/o. Dovvura Veera Reddy, Age: 66 years, Occ: Agriculture, R/o. H.No. 1-8-79, Allapur Village, Narayanakhed Mandal, Sangareddy District-502 286.

Where as Plaintiff Bank filled the above suit against you for recovery of amount. The same stands posted on 07-08-2024 for your appearance. You are here by required to appear on that day at 10.30 a.m. either in person or through Pleader, failing which the matter will be decided as per law.

(BY ORDER OF THE COURT)
VILAS SHASTRY, Advocate
H.No. 3-5-82, Near Sri Ram Mandir, Rachannapet, Zaheerabad Town, Sangareddy District-502 220,
Cell: 9849613240.

గుట్కా ప్యాకెట్ల పట్టివేత

నారాయణఖేడ్, జూలై 18: నారాయణఖేడ్ పట్టణంలో గురువారం ఎస్సై విద్యాచరణ్ రెడ్డి ఆధ్వర్యంలో టాస్క్‌ఫోర్స్ పోలీసులు తనిఖీలు నిర్వహించి రూ.3 లక్షల విలువ చేసే గుట్కా, పాన్ మసాలా ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నారు. పట్టణంలోని ఎస్ డీహెచ్ మార్ట్‌లో పోలీసులు సోదాలు నిర్వహించగా పెద్ద ఎత్తున గుట్కా, పాన్ మసాలా ప్యాకెట్లు లభ్యమయ్యాయి. యజమాని వెంకటేశంపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

రైతులు జాగ్రత్తగా ఉండాలి

సిర్గాపూర్, జూలై 18 : రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన రుణమాఫీ నేపథ్యంలో కొందరు సైబర్ నేరస్తులు కొత్త ఎత్తుగడతో మోసానికి పాల్పడుతున్నారని ఈ నేపథ్యంలో రైతులు తమకు వచ్చే ఫోన్ మెస్సేజ్ పట్ల జాగ్రత్తగా ఉండాలని సిర్గాపూర్ ఎస్సై వెంకట్‌రెడ్డి తెలిపారు. బ్యాంకు పేరిట వా ట్సాప్‌లో బ్యాంకు లోగోతో ఏపీకే ఫైల్స్ పంపుతున్నారని చెప్పారు. వాట్సాప్‌లో ఎ లాంటి ఏపీకే ఫైల్స్ వచ్చినా ఓపెన్ చేయొద్దని సూచించారు. ఎవరైనా నేరానికి గురైతే వెంటనే 1930 నంబర్‌కు కాల్ చేయాలన్నారు.

దర్గాకు భారీగా హాజరైన భక్తులు

న్యాల్‌కల్, జూలై 18 : మండలంలోని టేకూర్ గ్రామంలో గురువారం మైబుబ్ సుభానీ దర్గా మొహర్రం ఉత్సవాలకు తరలివచ్చిన వివిధ ప్రాంతాల భక్తజనంతో కిక్కిరిసిపోయింది. స్థానిక గ్రామ సమీపంలోని గట్టుపై ఉన్న గుహలోని మైబుబ్ సుభానీ దర్గాను దర్శించుకునేందుకు కర్ణాటక, తెలంగాణ ప్రాంతంలోని భక్తులు తరలివచ్చారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా దర్గా ఉత్సవ కమిటీ నిర్వహకులు అన్ని ఏర్పాట్లు చేశారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా జహీరాబాద్ డీఎస్పీ రామ్మోన్‌రెడ్డి ఆధ్వర్యంలో జహీరాబాద్ రూరల్ సీఐ నయీమోద్దీన్, హద్నూర్ ఎస్సై రామనాయుడు పర్యవేక్షణలో పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేశారు. ఈ వేడుకలకు పలు ప్రాంతాల భక్తులు పీరీలతో తరలివచ్చి దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం గ్రామంలోని ప్రధాన వీధుల గుండా పీరీలను ఊరేగింపు చేపట్టారు. కార్యక్రమంలో జహీరాబాద్ ఎంపీ సురేశ్‌కుమార్ షెట్కార్, మాజీ మంత్రి, జహీరాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి చంద్రశేఖర్, నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

టేకూర్‌లో దూద్‌పీరీలతో ఊరేగింపు చేపడుతున్న భక్తులు

ఆశ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలి

కోహీర్, జూలై 18: ఆశ వర్కర్ల సమస్యలను పరిష్కరించాలని సీఐటీయూ ఆధ్వర్యంలో గురువారం జహీరాబాద్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చే శారు. ఆశ వర్కర్లకు పనికి తగి న వేతనం నెలనెలా రూ.18 వేలు చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. ధర్నాలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి మహిపాల్, శశిరేఖ, శశికళ, నందమ్మ, శ్యామల, లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

నిరసన వ్యక్తం చేస్తున్న ఆశ వర్కర్లు

మహిళా సంఘాల అభివృద్ధికి ప్రత్యేక కృషి

మనూరు, జూలై 18 : మహిళా సంఘాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక కృషి చేస్తున్నదని జిల్లా ప్రాజెక్టు మేనేజర్ జయశ్రీ అన్నారు. గురువారం మనూరు ఐకేపీ కేంద్రంలో మహిళా సంఘాలతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడారు. మహిళలు ఆర్థికంగా ఎదగాలని పాడి గేదెలు, ఆవులు, మీసేవ కేంద్రాలు, క్యాం టీన్లు, చేపల వ్యాపారం, కోళ్లు, ఫుడ్ ప్రాసెసింగ్ తదితర వ్యాపారాలు పెట్టుకోవడానికి అవకాశం కల్పిస్తున్నదన్నారు. ఆసక్తి ఉన్న మహిళలకు స్త్రీ నిధి ద్వారా రుణాలు మంజూరు చేస్తామన్నారు. కార్యక్రమంలో ఐకేపీ ఏపీఎం వంశీకృష్ణ, ఎస్‌బీఎం కోఆర్డినేటర్ స్వామి, సీసీలు సంగయ్య, రాములు, నాగమణి, ఆపరేటర్ సంజీవులు, పలు గ్రామాల మహిళలు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న జయశ్రీ

వైమానిక దళంతో గీతం అవగాహన ఒప్పందం

పటాన్‌చెరు, జూలై 18 : భారతీయ వైమానిక దళంలో పని చేసే వారి పిల్లల విద్యకు మద్దతుగా గురువారం భారత వాయుసేనతో గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం గురువారం అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నది. ఈ ఒప్పందం ప్రకారం భారత వైమానిక దళ సిబ్బందిలోని వితంతువులు, పిల్లల కోసం నీట్ యూజీ ద్వారా ప్రవేశాలతో ఒక మెడికల్ (ఎంబీబీఎస్) సీటు కేటాయిస్తుంది. దీనికి అదనంగా, బీటెక్ ప్రోగ్రాంలో అర్హత ఉన్న విద్యార్థులకు ఎనిమిది ఇంజినీరింగ్ సీట్లు కేటాయించి, ప్రతిభ ఆధారంగా 50 శాతం వరకు ట్యూషన్ ఫీజులో రాయితీ కల్పిస్తారు. కోర్ ఇంజినీరింగ్ బ్రాంచ్‌ల్లో 20 సీట్లలో ప్రాధాన్యత ఇస్తుంది. గీతంలో అందుబాటులో ఉన్న స్కాలర్‌షిప్ కోసం వారు దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పిస్తున్నారు. ఈ అవగాహన ఒప్పందంపై ఎయిర్ వైస్ మార్షల్ రాజీవ్ శర్మ, గీతం హైదరాబాద్ అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీఎస్ రావు సంతకాలు చేశారు. ఎయిర్ కమాండర్ పంకజ్ జైన్, గ్రూప్ కెప్టెన్ రచనా జోషి, గీతం కోర్ ఇంజినీరింగ్ డీన్ ప్రొఫెసర్ వీఅర్ శాస్త్రిల సమక్షంలో ఒప్పందం కుదరింది. కార్యక్రమంలో సివిల్ ఇంజినీరింగ్ విభాగాధిపతి సీహెచ్ అఖిలేశ్, ఐఏఎఫ్ బృందం సభ్యులు పాల్గొన్నారు.

గీతంతో ఒప్పంద పత్రాలను మార్చుకుంటున్న వాయుసేన ప్రతినిధులు

అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులకు పౌష్టికాహారం

మనూరు, జూలై 18 : అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులకు పౌష్టికాహారం లభిస్తుందని టీచర్లు సంధ్యారాణి, కాశమ్మలు అన్నారు. గురువారం మండల పరిధిలోని మాయికోడ్‌లో అమ్మ మాట-అంగన్‌వాడీ బాట కార్యక్రమంపై అవగాహన కల్పిస్తూ చిన్నారులతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. చిన్నారులను అంగన్‌వాడీ కేంద్రాల్లో చేర్పించాలని వారు కోరారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రఘురాం, ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ ఆయా నాగమణి, పాల్గొన్నారు.

సిర్గాపూర్‌లో..

సిర్గాపూర్, జూలై 18 : మండల కేంద్రంలో అంగన్‌వాడీ టీచర్లు గురువారం అమ్మ మాట.. అంగన్‌వాడీ బాట కార్యక్రమంలో భాగంగా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా

మాయికోడ్‌లో నిర్వహిస్తున్న ర్యాలీ

మూడేళ్ల లోపు చిన్నారులను అంగన్‌వాడీకి పంపాలని ఇంటింటికీ తిరిగి తల్లిదండ్రులను కోరారు. కార్యక్రమంలో సిర్గాపూర్‌లోని నాలుగు కేంద్రాల టీచర్లు పార్వతి, శాంతమ్మ, సావిత్రి, పుష్పలత, స్కూల్ టీచర్లు, తల్లులు, పిల్లలు పాల్గొన్నారు. వాసర్‌లోని అంగన్‌వాడీ మూడో కేంద్రంలో టీచర్ సావిత్రి ర్యాలీ చేపట్టారు. కార్యక్రమంలో ఆయా జయసుధ తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో పాండురంగారుక్మిణీ దేవీల పల్లకీ సేవ

న్యాల్‌కల్, జూలై 18 : మండల పరిధిలోని రాంతీర్థం గ్రామంలో పాండురంగారుక్మిణీ దేవీల పల్లకీ సేవ ఊరేగింపు కార్యక్రమాన్ని గురువారంభక్తిశ్రద్ధలతో ర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో పాండురంగా-రుక్మిణీ దేవీల విగ్రహాలను ప్రత్యేకంగా అలంకరించి పూజలు నిర్వహించారు. భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో పరిసర గ్రామాల భక్తులు పాల్గొన్నారు.

పల్లకీ సేవ ఊరేగింపులో పాల్గొన్న భక్తులు

పాండురంగ ఆలయంలో ద్వాదశి వేడుకలు

కోహీర్, జూలై 18 : జహీరాబాద్ పట్టణంలోని రుక్మిణీపాండురంగ ఆలయంలో గురువారం ఆషాఢ మాస ద్వాదశిని పురస్కరించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా స్వామివారి పల్లకీసేవ, గోపాల కాడ నిర్వహించారు. అనంతరం ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో భగవద్గీత పారాయణం చేశారు. వేడుకల్లో పట్టణ సీఐ రవి, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు బెజుగం రాజగోపాల్, ప్రధాన కార్యదర్శి నామ రవికిరణ్ గుప్తా, అల్లాడి నర్సింహులు, అల్లాడి కృష్ణ, శ్రీనివాస్, బాలచందర్, మంకాల్‌సు భాశ్, కల్పన, పద్మ, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

పంట రుణమాఫీ వీసీలో అందరూ కాంగ్రెస్ నాయకులే

గుమ్మడిదల, జూలై 18 : మండల కేంద్రంలోని రైతువేదికలో జరిగిన పంట రుణమాఫీ వీడియో కాన్ఫరెన్‌లో అందరూ కాంగ్రెస్ నాయకులు.. కొంత మంది రైతు లే పాల్గొన్నారు. గురువారం గు మ్మడిదల మండల కేంద్రంలో మండల వ్యవసాయాధికారి శ్రీనివాస్‌రావు, ఎంపీడీవో ఉమాదేవి ఆధ్వర్యంలో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో మండలానికి చెందిన కాంగ్రెస్ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. కొంతమంది మాత్రమే రైతులు పాల్గొనడం గమనార్హం.

గుమ్మడిదల రైతువేదికలో జరిగిన రైతు రుణమాఫీ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు

విద్యార్థులకు విద్యాసామగ్రి అందజేత

గుమ్మడిదల, జూలై 18 : మూడు పాఠశాలల విద్యార్థులకు హెటిరోడ్రగ్స్ పరిశ్రమ యాజమాన్యం విద్యాసామగ్రి అందజేసింది. గురువారం మండలంలోని నల్లవల్లి, కొత్తపల్లి, మంబాపూర్ గ్రామాల్లో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు హెటిరో డ్రగ్స్ పరిశ్రమ ప్రతినిధి ఉమామహేశ్వర్‌రెడ్డి నోట్ పుస్తకాలు, పెన్నులు, జామెంట్రి బాక్స్‌లు, బ్యాగులు అందజేశారు. కార్యక్రమంలో పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రైతులు ఆయిల్ పామ్ సాగుకు మొగ్గు చూపాలి

కల్హేర్, జూలై 18: రైతులు ఆయిల్‌పామ్ పంటను సాగు చేసుకోవాలని గోద్రెజ్ ఆగ్రోవేట్ అయిల్‌ఫాం కంపె నీ జిల్లా మేనేజర్ స్వీటి వేగుంట తెలిపారు. గురువారం ఉద్యాన శాఖ ఆ ధ్వర్యంలో మండలంలోని కృష్ణాపూర్‌లో మాజీ జడ్పీటీసీ నర్సింహారెడ్డి భూమిలో వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా నారాయణఖేడ్ డివిజన్ ఉద్యాన శాఖ అధికారి మౌనిక రెడ్డితో కలిసి అయిల్‌పామ్ మొక్కలను నాటారు. ఈ సందర్భంగా వారు మా ట్లాడుతూ.. అయిల్‌పామ్ పంటను సాగు చే స్తే రైతులు స్థిరమైన ఆదాయం పొందవచ్చన్నారు. చీడ పీడల బెడద తక్కువగా శాతం ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కిష్టారెడ్డి, రైతులు శ్రీనివాస్‌గౌడ్, పీరయ్య, రైతులు పాల్గొన్నారు.

కృష్ణాపూర్‌లో అయిల్‌ఫాం మొక్కలను నాటిన అధికారులు, రైతులు

క్వారీలో పడిన ట్రాక్టర్

- నీటిలో డ్రైవర్ గల్లంతు

పటాన్‌చెరు, జూలై 18 : కంకర కోసం భారీగా తవ్విన క్వారీలో ట్రాక్టర్ పడి డ్రైవర్ గల్లంతైన ఘటన పటాన్‌చెరు పోలీస్‌స్టేషన్ పరిధిలోని లక్డారం గ్రామంలో జరిగింది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాలు.. మెదక్ జిల్లా కౌడిపల్లి మండలం తిమ్మాపూర్‌కు చెందిన పిచ్చకుంట్ల నర్సింహులు (32) ట్రాక్టర్ డ్రైవర్‌గా పని చేస్తూ లక్డారంలో నివాసం ఉంటున్నాడు. గురువారం లక్డారం గ్రామ పరిధిలోని క్రషర్ వద్దకు లోడ్ కోసం వెళ్లాడు. ఈ క్రమంలో ట్రాక్టర్ అదుపుతప్పి క్వారీ గుంతలో పడింది. దీంతో నర్సింహులు ట్రాక్టర్‌తో పాటు నీటిలో మునిగిపోయాడు. ఈ దుర్ఘటనను చూసిన స్థానికులు పటాన్‌చెరు పోలీసులకు సమాచారం ఇచ్చారు. నీటిలో గల్లంతైన నర్సింహులును, ట్రాక్టర్‌ను తీసేందుకు పోలీసులు చర్యలు తీసుకుంటున్నారు. క్వారీ గుంతలు బాగా లోతుగా ఉండడంతో వారిని తీయడం ఆలస్యం అవుతున్నది. ఈ మేరకు కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పటాన్‌చెరు పోలీసులు కేసు నమోదు చేశారు.

23న ఇంటర్వ్యూలు

కోహీర్, జూలై 18: ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ విభాగంలో ఖాళీగా ఉన్న పదిపోస్టులను భర్తీ చేసేందుకు ఈ నెల 23న సంగారెడ్డి పట్టణంలోని ప్రభుత్వ దవాఖానలో ఉన్న 108కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహిస్తామని ఉమ్మడి మెదక్ జిల్లా ప్రోగ్రాం మేనేజర్ జనార్దన్ తెలిపారు. బీఎస్సీ నర్సింగ్, బీఎస్సీ లైఫ్‌సైన్స్, ఫార్మసీ పూర్తి చేసిన నిరుద్యోగులు ఇంటర్వ్యూలకు హాజరు కావాలని ఆయన సూచించారు.

కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

చౌటకూర్, జూలై 18 : మండలంలో 31 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులను గురువారం తహసీల్ కార్యాలయ ఆవరణలో ఉప తహసీల్దార్ అనుదీప్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వివిన్ డ్రగ్స్ పరిశ్రమలో కార్మికుల ఆందోళన

జిన్నారం, జూలై 18 : గడ్డపోతారం పారిశ్రామిక వాడలోని వివిన్ డ్రగ్స్ పరిశ్రమలో కార్మికులు గురువారం ఆందోళన చేశారు. ఏడు నెలలుగా పెండింగ్‌లో ఉన్న జీతాలను చెల్లించాలని డిమాండ్ చేస్తూ పరిశ్రమలోని ఎస్ఆర్‌పీ కాలమ్ ప్లాంట్ పైకి 70 మంది కార్మికులు ఎక్కారు. పరిశ్రమ ప్రతినిధులు ఫోన్‌లో మాట్లాడిన వినలేదు. ఒక్క నెల జీతం రాకుంటే ఎన్నో ఇబ్బందులు పడుతామని, ఏడు నెలలుగా జీతాలు ఇవ్వకపోతే మా కుటుంబాలు ఎలా గడుస్తాయని ప్రశ్నించారు. పరిశ్రమలోని 350 మంది కార్మికులు విధుల్లోకి వెళ్లకుండా జీతాల కోసం ఆందోళన చేపట్టారు. ఈ విషయం జిల్లా కలెక్టర్ దృష్టికి వెళ్లింది. బొల్లారం సీఐ కార్మికులతో ఫోన్‌లో మాట్లాడుతూ ఎస్ఆర్‌పీ కాలమ్ ప్లాంట్ పై నుంచి కిందకు దిగాలని కోరినా కార్మికులు వినలేదు. దీంతో ఇద్దరు కానిస్టేబుళ్లు పైకి ఎక్కేందుకు ప్రయత్నించారు. పోలీసులు మీదకు వస్తే తాము కిందకు దూకుతామని హెచ్చరించడంతో పోలీసులు వెనక్కి తగ్గారు. కార్మికుల నిరసన ఇంకా కొనసాగుతూనే ఉంది. భోజనాలు కూడా అక్కడే చేశారు.

ఎస్ఆర్‌పీ కాలమ్ ప్లాంట్‌పై ఎక్కి జీతాల కోసం నిరసన చేపట్టిన కార్మికులు

అంగన్‌వాడీల నిరాహార దీక్షలు ప్రారంభం

కోహీర్, జూలై 18 : అంగన్‌వాడీ టీచర్లు, సిబ్బంది సమస్యలను పరిష్కరించాలని గురువారం జమీరాబాద్ పట్టణంలో రిలే నిరాహార దీక్షలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్‌వాడీ టీచర్లతో పాటు రిటైర్మెంట్ అయ్యే వారికి మంచి బెనిఫిట్స్ అందించాలని సూచించారు. ఉద్యోగ విరమణ పొందే సమయంలో టీ